www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 డిసెంబర్ 2025
5
తూర్పుగోదావరి

జాతీయ వాలీబాల్ పోటీలకు మౌనిక

ప్రజాశక్తి - చాగల్లు

జాతీయ స్థాయి వాలీ బాల్ పోటీలకు చాగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మౌనిక ఎంపికైందని ప్రిన్సిపాల్ పావని తెలిపారు. ఆమె మాట్లాడుతూ జలాది మౌనిక ఎస్‌విఆర్‌కె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ హెచ్ఇసి చదువుతుందన్నారు. బుధవారం నుండి విశాఖలో జరిగే శిక్షణకు హాజరవుతుందన్నారు. అనంతరం రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి వాలీ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. మౌనికను ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఉద్యోగులకు అందని జీతాలు

- వేతన జీవులకు తప్పని అవస్థలు
- డిసిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం

వహిస్తున్న శాఖలో దుస్థితి

కొవ్వూరులో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ భవనాలు

ప్రజాశక్తి - కొవ్వూరు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య విభాగం(ఆర్‌డబ్ల్యూఎస్)లో చిరుద్యోగులకు ఐదు నెలలుగా జీతాలు అంద డం లేదు. జిల్లా వ్యాప్తంగా నీటి నాణ్యతా ప్రమాణాలను పరీక్ష చేసే ప్రయోగశాలలో పని చేస్తున్న సిబ్బందికి ఆగస్టు నుంచి జీతాలు అందడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా 521 మంది సిబ్బంది ఈ ల్యాబ్‌ల్లో పనిచేస్తున్నారు. జీతాలు అందక కుటుంబ పోషణ భారమై నానా కష్టాలు పడుతున్నారు. ఇంటి అద్దె, పిల్లల ఫీజులు, నెలవారీ ఖర్చులు, ఇఎంఐలకు చేతిలో చిల్లిగవ్వలేక అల్లాడుతున్నారు. నూతన జిల్లాలు ఏర్పడి నాలుగేళ్లు కావొస్తున్న ఇంతవరకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ విభజన ఇంకా పూర్తికా లేదు. వీరితోపాటు రెగ్యులర్ ఉద్యోగులైన ఎఇలు, మినిస్టీరియల్ సిబ్బంది, డిఇలకు కూడా ఈనెల జీతాలు ఇంకా అందలేదు. గతేడాది ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ కార్యాలయం తరలింపుతో జీతాల కోసం సిబ్బంది ఇబ్బందులను చవిచూశారు. ఒకటో తారీఖున అందాల్సిన జీతాలు పదో తారీకు వచ్చినా అందక పోవడం పట్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

చిరుద్యోగులకు తప్పని పాట్లు

నీటి నాణ్యతా ప్రయోగశాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే సిబ్బందికి ఆగస్ట్ నుంచి జీతాలు అందడం లేదు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక కెమిస్ట్రీస్, మైక్రో బయాలజిస్ట్, ఇద్దరు ల్యాబ్ అసిస్టెంట్లు, ఒక హెల్పర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటారు. జిల్లాలో కొవ్వూరు, రాజమండ్రి డివిజన్లు ఉన్నాయి. కొవ్వూరు ఏలూరు ఎస్ఇ పరిధిలోను, రాజమహేంద్రవరం డివిజన్ కాకినాడ ఎస్ఇ పరిధిలోను పనిచేస్తుంది. ఉమ్మడి తూర్పుగోదావరిలో కాకినాడ, రావులపాలెం, అమలాపురం, ప్రత్తిపాడు, అడ్డతీగల, రంపచోడవరం కూనవరం, రాజమహేంద్రవరంలో ల్యాబ్‌లు పని చేస్తున్నాయి. వీటిలో 36 మంది సిబ్బంది పని చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ఇదే పరిస్థితి నెలకొంది.

జీతాలు ఇప్పించి ఆదుకోవాలి

ఆగస్టు నెల నుంచి జీతాలు అందక పోవ డంతో ఇబ్బందులు పడు తున్నాం. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మా కుటుంబ బాధలను దృష్టిలో ఉంచు కుని జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి అనుభవిస్తున్నాం. కనిష్టంగా 15 నుంచి 20 ఏళ్లుగా ల్యాబ్ లోనే పనిచేస్తున్నాం.ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.

-ఎస్‌ఎన్‌వి.గణేష్‌కుమార్,
ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల సంఘం

పంపుల నుంచి విడుదలవుతున్న నీరు

పెండ్యాల పంపింగ్ స్కీం నీరు విడుదల

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

పెండ్యాల పంపింగ్ స్కీం నుంచి రైతులకు సాగు నీటికి మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండ్యాల పంపింగ్ స్కీం నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల, మోటార్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల నీటి విడుదల కార్యక్రమం ఆలస్యమైందన్నారు. మరమ్మతు ఖర్చుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సాగునీటి సంఘం రాసిన లేఖను అందించానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందుకు దాదాపు రూ. 7.5 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఈ విషయమై ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీతో మాట్లాడామన్నారు. అక్కడి నుంచి అనుమతి రావాల్సి ఉందన్నారు. గతంలో ఇక్కడ కలెక్టర్‌గా పని చేసి ప్రస్తుతం రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ (ఆర్ అండ్ ఆర్)లో విధులు నిర్వర్తిస్తున్న ప్రశాంతితో ఈ అంశంపై మాట్లాడానని చెప్పారు. ఈ అంశాన్ని ఆమె ఫాలోఅప్ చేస్తున్నట్లుగా మంత్రి వివరించారు. త్వరలోనే శుభవార్త వింటామన్నారు. స్థానిక అధికారులు ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

చర్చిలపై దాడులను ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి - కొవ్వూరు

సనాతన ధర్మాచారాలు పేరుతో క్రైస్తవ మందిరాలపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని, ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని క్రిస్టియన్ సేవా సంఘ్ జాతీయ కన్వీనర్ బొంతా శ్యామ్‌రవిప్రకాష్ అన్నారు. కొవ్వూరులో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులో ఆదివారం క్రైస్తవ మందిరంపై దాడులకు పాల్పడి, ప్రార్థనలు అడ్డుకుని, మందిరాన్ని మూసి వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 25 ప్రకారం భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ హక్కును కల్పించిందన్నారు. భారతీయులు ఏ మతన్నైనా స్వీకరించొచ్చని, ప్రచారం చేసుకోవచ్చని తెలిపారు. నేడు సనాతన ధర్మం పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రవాదులు క్రైస్తవ ప్రార్థనా మందిరాలపై దాడుల కు పాల్పడడం దుర్మార్గమన్నారు తక్షణమే గొల్లప్రోలులో మూసివేసిన చర్చిలను తెరిపించాలని, యథావిధిగా ప్రార్థనలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

సమస్యలపై ఉపాధ్యాయుల ప్రదర్శన

ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రదర్శనలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వూరులో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పి.జయకర్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారాలు నిర్వహిస్తున్న తరగతులను తక్షణమే నిలిపివేయాలన్నారు. ప్రతి రోజూ టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రగతి నమోదును నిలిపేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సమస్యలపై చిత్త శుద్ధి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం అందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాస్, డి.మనోజ్‌కుమార్, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదుపులోనే శాంతి భద్రతలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ఎస్‌పి

మండలంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని ఎస్‌పి డి.నరసింహ కిషోర్ అన్నారు. మంగళవారం ఆయన ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తొలుత సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. మండలంలో నేరాల తీరు, కేసుల నమోదు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణం సరిహద్దు ప్రాంతంగా ఉండడం కారణంగా పాలంగి, తదితర గ్రామాల్లో చోరీలు జరుగుతున్నాయన్నారు. నిడదవోలు సర్కిల్ లోని పోలీస్ స్టేషన్‌లలో సిబ్బంది తక్కువ ఉన్న స్టేషన్లకు గుర్తించి భర్తీ చేస్తామన్నారు. మండలంలో క్రైమ్ రేట్ తక్కువగానే ఉందని, కుటుంబ తగాదాల కేసులు కొంచెం అధికంగా ఉన్న మాట వాస్తవమన్నారు. రానున్న సంక్రాంతి పండుగ దృష్ట్యా చట్టాలను పక్కాగా అమలు చేయాలని ఎస్ఐ డి.రవికుమార్‌కు సూచించారు. స్టేషన్ నుంచి నిర్వహిస్తున్న పలు ప్రజోపయోగ కార్యక్రమాలను తప్పనిసరిగా మీడియాకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిఎస్‌పి దేవకుమార్, నిడదవోలు సిఐ జివిజి.తిలక్, ట్రైనీ ఎస్ఐ నవీన్‌కుమార్, ఎఎస్ఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్, స్టేషన్ సిబ్బంది, జిఎంఎస్‌కెలు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

స్క్రబ్ టైఫస్‌పై ప్రజల్లో అవగాహన పెంచడానికి గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ బి.మౌనిక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రికెట్సియా అనే బాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు. ఇది ముఖ్యంగా ఎలుకలు, చుంచులు, పందికొక్కులపై ఉండే పరాన్నజీవుల ద్వారా వ్యాపిస్తుందన్నారు.జ్వరం, తలనొప్పి, వంటి నొప్పులు, క్రిమి కుట్టిన చోట ఎర్రటి పుండు, నల్లటి మచ్చ, లింఫ్ గ్రంథాల వాపు వంటి లక్షణాలుంటాయన్నారు. రక్తపరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించొచ్చన్నారు. నివారణ చర్యల్లో భాగంగా గృహ పరిసరాల్లో ఎలుకలు, చుంచులు, పందికొక్కులను నిర్మూలించుకోవాలని సూచించారు. ఎలుకలు తిరిగే ప్రాంతాల్లో గడ్డిపై కూర్చోవడం, నిద్రించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.సతీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎ.శ్రీకృష్ణుడు, హెల్త్ సూపర్‌వైజర్ వి.వర్ధన్, స్థానిక ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తణుకు టౌన్‌లోని రత్నా నర్సింగ్ హోమ్ వైద్యురాలు డాక్టర్ అమృత వైద్య పరీక్షలు నిర్వహించారు. 28 మంది గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేసి వైద్య సలహాలు అందించారని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ తెలిపారు.

ఇంటి స్థలం కోసం దరఖాస్తుల వెల్లువ

పిఎంఎవై గ్రామీణ్‌లో నమోదు

ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 22,277

ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాం తాల్లో ఇళ్ల నిర్మాణానికి, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. అర్హులను గుర్తించేందుకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చి ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. జిల్లాలో వెల్లువలా దరఖాస్తులు వచ్చి పడుతున్నాయి.కొత్తగా ఇళ్లకు, ఇళ్ల స్థలాలకు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి గత నెల 30తో గడువు ముగిసింది. ఈ నెల 14 వరకు దరఖాస్తుల వెరిఫికేషన్ చేయనున్నారు. ఇప్పటికే జిల్లాలో 22,277 దరఖాస్తులు వచ్చాయి. సొంత స్థలం ఉండి అక్కడే నిర్మాణం చేపడతామనే వారికి ఇంటి నిర్మాణానికి ఈ పథకంలో భాగంగా ఆర్థిక సాయం చేస్తారు. అసలు స్థలం లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణాన్ని చేపడతారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్‌టిఆర్ ఇళ్ల నిర్మాణాలను అసంపూర్తిగా పూర్తి చేసిన వారికి మిగిలిన భాగం పూర్తి చేయడానికి సైతం దరఖాస్తులు కోరుతున్నారు. సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

లబ్ధిదారుల ఎంపిక ఇలా..

ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా జరిగేలా కేంద్ర ప్రభుత్వం ఆవాస్‌ప్లస్ అనే ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. రాష్ట్రంలో అర్హులను గుర్తించే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్, గృహనిర్మాణ శాఖ ఎఇలకు ప్రభుత్వం అప్పగించింది. వీరు ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించాలి. దరఖాస్తు దారు ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇల్లు, లొకేషన్ ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు, కొత్తగా ఎక్కడ ఇంటి నిర్మాణం చేపడతారో ఆ స్థలాన్ని ఫొటో తీస్తారు. దరఖాస్తుదారు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ముఖ గుర్తింపును యాప్ క్యాప్చర్ చేసిన వెంటనే ఆధార్ కార్డు ఆటోమేటిక్‌గా డిస్‌ప్లే అవుతుంది. జాబ్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుంటారు. దరఖాస్తుదారుల్లో మొదట అత్యం త పేదలకే ఇల్లు మంజూరయ్యేలా యాప్‌ను కేంద్ర ప్రభు త్వం డిజైన్ చేసింది. యాప్‌లో నమోదైన వివరాల ఆధారంగా అర్హుల జాబితా సిద్ధం కానుంది. ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యం ఇస్తారు. యాప్ ద్వారా నమోదు చేసిన వారి వివరాలను కేంద్రానికి నివేది చనున్నారు, అక్కడ పరిశీలించి తుది జాబితాకు అనుగుణంగా ఇల్లు మంజూరు అవుతుంది.

దరఖాస్తుల పరిశీలన అనంతరం ఎంపిక

ఇంటి స్థలం ఉండి ఇల్లులేని వారు, అసలు ఇంటి స్థలం లేనివారు, గత టిడిపి ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారిలో అర్హులు ఈనెల 14వ తేదీ వరకూ దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో 22, 277 దరఖాస్తులు వచ్చాయి. అర్హులైన వారిని ఎంపిక చేసి ఇల్లు, ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తారు.

-ఎన్ బుజ్జి జిల్లా హౌసింగ్ పీడీ

కంప్యూటర్, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ఆల్కట్ గార్డెన్స్ వద్ద నున్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో కంప్యూటర్ టాలీ, జ్యూట్ బ్యాగ్ తయారీలో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. కనీసం ఇంటర్మీడియట్ పాసై ఉండాలని తెలిపారు. కంప్యూటర్ బేసిక్స్ తెలిసి 19 నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్నవారు అర్హులని తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్టులు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్, కేస్ట్ సర్టిఫికెట్ జిరాక్సులు తీసుకుని కార్యాలయంలో సంప్రదించాలన్నారు. శిక్షణాకాలంలో భోజన, వసతి సదుపాయం అందిస్తామన్నారు. వివరాలకు 0883- 2420242 2428807, 9700765169, 9701359954, 7780599939 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రోపర్టీ పార్సిల్ మ్యాప్‌లను అందిస్తున్న అధికారులు

కోమటికుంటలో స్వమిత్వ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి- గోపాలపురం

మండలంలోని కోమటికుంట పంచాయతీ కార్యాలయం వద్ద స్వమిత్వ ప్రత్యేక గ్రామసభను మంగళవారం పంచాయతీ కార్యదర్శి ఎం.నాగాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఎంపిడిఒ జి.రాజమనోహర్, డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.సుజాత, సర్పంచ్ వెలగ ప్రమీలకుమారి పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను గుర్తించి వాటి సరిహద్దులను నిర్ధారిస్తారన్నారు. గ్రామస్తులకు వారి ఆస్తులపై స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించేందుకు స్వమిత్వ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు, నివాసాలు, గ్రామ కంఠాలు, రోడ్లు, సర్వే ద్వారా గుర్తించి వాటి హద్దు సరిహద్దులను నిర్ధారించినట్లు తెలిపారు. కోమటికుంట గ్రామంలో 438 స్థలాలకు సంబంధించి పిపిఎంలు వచ్చాయని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో తెలపాలన్నారు. అనంతరం గ్రామస్తులకు ప్రాపర్టీ పార్సిల్ మ్యాప్స్ అందజేశారు.

వాడివేడిగా మండల సమావేశం

ప్రజాశక్తి-కడియం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ప్రసాద్

కడియం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై వాడివేడిగా చర్చ జరిగింది. అధికారులు పూర్తిగా సమాధానం చెప్పే అవకాశాన్ని నాయకులు ఇవ్వకపోగా, అన్నీ తామై వ్యవహరించారు. ముఖ్యంగా జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్ మాట్లాడుతూ మండలంలో గంజాయి వాడకం బాగా పెరిగిపోయిందన్నారు. గ్రామ శివారులలో గంజాయి బ్యాచ్‌లు పేట్రేగి పోతున్నాయన్నారు. అరికట్టకపోతే దాడులకు కూడా పాల్పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయిని నిర్మూలించడంలో పోలీసులు పూర్తిగా విఫలమ య్యారన్నారు. వైస్ ఎంపిపి పంతం గణపతి స్పందిస్తూ అటువంటివారిని పోలీసులు పట్టుకుంటే, కొన్ని సందర్భాల్లో రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు వదిలేస్తున్నారన్నారు. అందరూ ఐక్యంగా గంజాయి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎంపిపి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరూ కలిసి గంజాయి నిర్మూలనపై తీర్మానం చేసి, అలాగే స్థానిక పోలీసులు వైఫల్యంపై ఎస్‌పి దృష్టికి తీసుకువెళదామన్నారు. దీనికి సభ్యులందరూ ఆమోదం తెలిపారు. బాల్యవివాహాల నిరోధానికి కషి చేస్తామంటూ సమావేశంలో ప్రతిజ్ఞ చేయాలని ఐసిడిఎస్ అధికారిని కోరగా ఒక గ్రామ సర్పంచ్ తిరస్కరించారు. అలాగే అధికారులు కొన్ని విషయాల్లో చూసి చూడనట్లు వ్యవహరించాలని, గత ప్రభుత్వంలో ఒకలాగ, ప్రస్తుత ప్రభుత్వలో మరోలాగా వ్యవహరించడం తగదన్నారు. దీనితో ప్రజల్లో తాము చులకన అవుతున్నామన్నారు.



ఆధునిక సాగుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - చాగల్లు

రైతు సభలో మాట్లడుతన్న జోగినాయుడు

రైతుల జీవన విధానంలో సుస్థిరత సాధించడానికి ఆధునిక వ్యవసాయ విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని శ్రీకాకుళం జిల్లా నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.జోగి నాయుడు సూచించారు. నేలటూరులో జిల్లా ఏరువాక కేంద్రం, శ్రీకాకుళం జిల్లా నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రైదు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జోగి నాయుడు మాట్లాడారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం, యాంత్రీకరణ, నూతన వంగడాలు, లాభదాయకమైన సేద్యం, మార్కెటింగ్ పరిజ్ఞానం, వివిధ పంటల్లో అధిక దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామీణ వ్యవసాయ అవగాహన, అనుభవ కార్యక్రమం(రావెప్) ద్వారా రైతు కమతాల్లో పంటల సాగు, చీడపీడల యాజమాన్యం, సూక్ష్మధాతువుల లోప నివారణ, కలుపు, ఎలుకల నివారణ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు మాట్లాడుతూ నాలుగు నెలలుగా గ్రామాలలో రావెప్ విద్యార్థుల కార్యకలాపాలను సభకు నివేదించారు. దీనికి సహకరించిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్ర వేత్తలు డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు, మానుకొండ శ్రీనివాస్, గ్రామ పెద్దలు తాళ్లూరి హరచంద్ర ప్రసాద్, ఎంపిటిసి తాళ్లూరి రమ్య, మార్కెట్ కమిటీ పూర్వ చైర్మన్ ఆళ్ల హరిబాబు, పరపతి సంఘ ప్రెసిడెంట్ బొల్లిన శివనాగేంద్ర కొవ్వూరు ఎడిఎ సిహెచ్.శ్రీనివాస్, ఎస్.జయరామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశం నుంచి ఎంపిటిసిల వాకౌట్

ప్రజాశక్తి - తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత స్థానిక సంస్థలకు, ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా అధికార పార్టీకి చెందిన ఎంఎల్ఎలు పెత్తనం చెలాయిస్తున్నారంటూ పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పరిషత్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమవేశంలో పలువురు సభ్యులు మాట్లాడారు. తమకు గౌరవ వేతనం కూడా అందడం లేదన్నారు. దీనిపై ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గౌరవ వేతనం విషయాన్ని సిఇఒ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అయినప్పటికీ వారు శాంతించలేదు. ఎన్నికలకు ముందు పంచాయతీల్లో తీర్మానాలు చేసిన అభివృద్ధి పనులు చేయనివ్వకుండా నేటికీ ఆటంకాలు కలిగిస్తున్నారన్నారు. కూటమి నాయకులు ప్రతిపాదిస్తేనే అభివృద్ధా అని ప్రశ్నించారు. గజ్జరం ఎంపిటిసి గుంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ గౌరవ వేతనం విషయంపై క్లారిటీ వస్తేనే సర్వసభ్య సమావేశం జరుగుతుందని అంటూ సభ్యులంతా వాకౌట్ చేశారు. అధికారులు కూడా సర్పంచులు, ఎంపిటిసిలను పట్టించుకోవట్లేదని, ప్రొటోకాల్ పాటించట్లేదన్నారు. దీంతో సమావేశం వాయిదా పడింది.

దేవాలయా అభివృద్ధికి నిధుల కోసం వినతి

ప్రజాశక్తి - కొవ్వూరు

రానున్న గోదావరి పుష్కరాలకు కొవ్వూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయాల పునరుద్ధరణ, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయించాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం దేవదాయ శాఖ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. విజయవాడలోని గొల్లపూడి వెళ్లి దేవదాయ కమిషనర్‌కు రూ.22 కోట్ల ప్రతిపాదనల పత్రాలను ఆయన అందజేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు దేవాలయాల పున్ణనిర్మాణం, ప్రహరీలు, గదులు, కాటేజీలు, గాలి గోపురాలు, రూఫ్, ఫ్లోరింగ్, ప్రదక్షిణ మండపాలు, ఎలక్ట్రికల్ పనులకు నిధులు చేయాలని ప్రతిపాదనలు అందించారు. టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎం.శివరామకష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - బిక్కవోలు

రంగాపురం కుడుముల చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై మాజీ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి బిక్కవోలు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి స్థానిక ఎంఎల్ఎ కనుసన్నల్లో నియోజకవర్గంలో మట్టి మాఫియా నడుస్తుందన్నారు. 3వేల క్యూబిక్ మీటర్ల పరిమితికి అనుమతులిస్తే సుమారు30వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసారాన్నరు. దీనిపై అధికారులకు తెలియజేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనానరు. మట్టి దందాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంటన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం భూపాలపట్నం హత్య కేసులో మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ వైఅర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. గత నెల ఐదో తేదీన కాకర అప్పారావును హత్య చేసి పరారైన కుళ్ళ నాగేశ్వరరావును గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బస్ షెల్టర్ వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తన అన్నయ్య రాజిబాబుతో కలిసి అప్పారావును రాడ్లతో కొట్టి చంపినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ వెల్లడించారు.

ఫిజియోథెరపీ కేంద్రంలో చోరీ

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మార్కెట్ యార్డు సమీపంలోని శ్రీ సుకన్య ఫిజియోథెరఫీ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. కేంద్రంలో ఉన్న రూ.30 వేల నగదును, ఈ కేంద్రానికి ఎదురుగా ఉన్న ఇంటిలో ద్విచక్రవాహనాన్ని దొంగలు ఎత్తుకుపోయారు. తుని ఎంపిపి బొప్పన రాము ఫిజియోథెరఫీ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. సిసి పుటేజీలను పోలీసులు పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విజయబాబు తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం తుని రైల్వే స్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన అభిషేక్‌గా గుర్తించారు. అతని వద్ద రూ.52 వేలు నగదు ఉండటంతో అతనని ప్రశ్నించారు. సరియైన సమాధానం చెప్పకపోవడంతో అతనిని అరెస్టు చేసినట్లు రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. అతని నుంచి రూ.52 వేల నగదుతోపాటు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్నామన్నారు. తనిఖీల్లో రాజమహేంద్రవరం క్రైం ఎస్ఐ సతీష్, ఎఎస్ఐ గోవిందు, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

490 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - రౌతులపూడి

అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంఎస్ఒ ప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలావున్నాయి.. మండలంలోని గిరిజం గ్రామానికి చెందిన చెక్కా సతీష్ ప్రజల నుంచి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని రౌతులపూడికి ఆటోలో తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. 11 సంచుల్లో 490 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యం విలువ సుమారు రూ.22,775 ఉంటుందని ఎంఎస్ఒ ప్రసాద్ తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న సతీష్‌పై 6ఎ కేసు నమోదు చేసి,ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో విద్యార్థి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చేబ్రోలు హరే రామ్ నగర్‌కు చెందిన జాగు ప్రదీప్(17) గడచిన శనివారం సెల్‌ఫోన్‌తో ఇంటి వద్ద ఆడుతున్నాడు. చదువుకోకుండా తరచూ ఫోన్‌తో కాలక్షేపం చేయడం ఏంటని తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన ప్రదీప్ ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. ప్రదీప్ కోసం పరిసర ప్రాంతాలలోనూ బంధువుల ఇళ్లలోనూ వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుమారుడు అదృశ్యంపై అతని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రదీప్ స్థానిక ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పట్ట పగలే చోరీ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇల్లు అద్దెకు కావాలని వచ్చి మహిళపై దాడి చేసి పుస్తెలతాడు, మంగళ సూత్రాలు పట్టపగలే చోరీ చేసిన సంఘటన మంగళవారం స్థానిక శ్రీరామ్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానిక పులపర్తి సూపర్ బజార్ ప్రక్కన ఉన్న పైలా శ్రీమన్నారాయణ ఇంట్లోకి మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఇల్లు అద్దెకు కావాలన్నారు. ఇంటి ఓనర్ భార్య సుబ్బ లక్ష్మి వారికి ఇల్లు చూపిస్తుండగా ఆమెపై మత్తుమందు స్ప్రే చేసి మెడలో ఉన్న సుమారు మూడు కాసుల బంగారంతో చేసిన ఆభరణాలను దోచుకుపోయారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని ఎస్ఐ రఘునాథరావు పరిశీలించారు. సీసీ పుటేజ్ ఆధారంగా చోరీ వివరాలను సేకరిస్తున్నారు.

అత్యాచార ఘటనలో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితునితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. వివరాలను మంగళవారం ముమ్మిడివరం పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు గ్రామానికి చెందిన బాలిక గురుకుల పాఠశాలలో టెన్త్ చదువుతో ఒదన్నారు. విద్యార్థిని ఇంటి సమీపంలో నివసిస్తున్న నిందితుడు మోకా గిరిబాబు అలియాస్ గిరి, నేరేడుమిల్లి అర్చనాదేవి ఈనెల 3న గురుకుల పాఠశాలకు వెళ్లారన్నారు. అక్కడి సిబ్బందికి బాబాయిగా నమ్మబలికి, విద్యార్థినిని ఆసుపత్రి నెపంతో వెంట తీసుకువెళ్లారన్నారు. బయటకు వెళ్లిన అనంతరం గౌరీపట్నం తీసుకువెళ్లి అక్కడి నుంచి అమలాపురంలోని గణపతి లాడ్జి తీసుకువెళ్లారన్నారు. లాడ్జి గుమాస్తా నాగవరపు వెంకటరమణ అలియాస్ బద్రి సహకారంతో బాలికపై గిరిబాబు రెండు సార్లు అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో గుర్తించామన్నారు. మర్నాడు గురుకుల పాఠశాలకు బాలికను తీసుకువచ్చి దించి వేశారన్నారు. ముందురోజు ప్రిన్సిపల్ దూడ దైవ శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని గిరిని అదుపులోకి తీసుకుని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్ ఆధ్వర్యం లోదర్యాప్తు చేపట్టామన్నారు. విద్యార్థిని ఆచూకీ గుర్తించామన్నార . బాధితురాలి వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడు గిరిబాబుతో పాటు అతనికి సహకరించిన అర్చనాదేవి, లాడ్జి గుమస్తా వెంకటరమణ (బద్రి)లను సోమవారం అరెస్ట్ వారిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

గోకవరంలో ఆర్ఆర్‌టి బృందం పర్యటన

అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఆర్‌టి బృందం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని జి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిత సమక్షంలో ఈస్ట్ గోదావరి జిల్లా స్క్రబ్ టైఫస్ నివారణ, నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా స్థాయి ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ (ఆర్‌ఆర్‌టి) స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ మండలాన్ని సందర్శించారు. ప్రజలకు, పంచాయతీ, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ, ఇతర శాఖల సిబ్బందికి స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కల్పించారు. గోకవరం-1 సచివాలయ పరిధిలో రామన్నదొర వీధిలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫీవర్స్ సర్వేను పరిశీలించారు. స్క్రబ్ టైఫస్ లక్షణాలు, వ్యాప్తి చెందుతుంది, పరిశుభ్రతా చర్యలు, నివారణా చర్యలు, కీటకాల నియంత్రణ, వ్యాధి సంభవించినప్పుడు తక్షణ చికిత్స, గ్రామీణ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంట పొలాల్లో పని చేసే రైతులు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. పశువుల కొట్టాలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు, మలిన నీటి నిల్వల వద్ద పరిశుభ్రత చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎస్‌ఎస్‌టి పి.శాస్త్రి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ రాజీవ్, హెల్త్ సూపర్ వైజర్స్ కె.సురేష్‌బాబు, టి.శ్రీనివాస్, ఎంపిటిసి మాజీ సభ్యులు పులపర్తి బుజ్జి, ఎంఎల్‌హెచ్‌పి రమ్య, ఎఎన్‌ఎం వెంకటలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు నాగేశ్వరావు, పవన్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం స్థానిక దానవాయిపేట ఎస్‌కెవిటి కళాశాలలో నిర్వహించిన సిడబ్ల్యు ఎస్ఎన్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలను నగరపాలక సంస్థ కమిషనర్ రాహూల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగ విద్యార్థుల్లో అపారమైన సృజనాత్మకత ఉంటుందన్నారు. దాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. వారికి సరైన అవకాశాలు, వేదిక కల్పిస్తే ఏ స్థాయిలోనైనా రాణిస్తారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రతేక ఆకర్షణగా నిలిచాయి. కమిషనర్ రాహూల్ మీనా మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. పాల్గొన్న ప్రతివారూ గెలిచినట్టేనన్నారు.

ఎస్ఎఫ్ఐ రాజమండ్రి నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

ఎస్ఎఫ్ఐ రాజమహేంద్రవరం నగర కమిటీ మంగళవారం 19 మందితో ఎన్నికైందని జిల్లా అధ్యక్షులు వై.భాస్కర్, కార్యదర్శి ఎన్.రాజా తెలిపారు. వారు మాట్లాడుతూ నగర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.కనక, కె.జ్యోతిర్మయి, నగర ఉపాధ్యక్షులుగా సౌమ్య, లహరి, సహాయక కార్యదర్శులుగా కార్తీక్, చక్రి, కమిటీ సభ్యులుగా హేమంత్, బాలాజీ, సాహితి, నందిని, తను, సాయి, సంధ్య, అఫ్రిన్, కోటేశ్వరి, బిందు, చాందిని, నాగచైతన్య, శ్రీ వల్లి ఎన్నికయ్యారన్నారు. అలాగే జిల్లా విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరుగుతుందన్నారు. ఈ సంరద్భంగా ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందన్నారు. విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ హాజరవుతారన్నారు.

శరవేగంగా పూలే, అంబేద్కర్ భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రాజమహేంద్రవరం గోదావరి గట్టున రూ.2.50 కోట్లతో నిర్మిస్తున్న పూలే, అంబేద్కర్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఆరు నెలల్లో భవనం పూర్తవుతుందని సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులను మంగళవారం కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పూలే, అంబేద్కర్ రెండు పేర్లతో కలిపి భవనం నిర్మిస్తున్నామన్నారు. ఇంతకు ముందు రెండు పేర్లతో వేరు వేరుగా భవనాలు నిర్మించారని, అయితే ఇప్పుడు రెండు కలిపి నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది రాష్ట్ర చరిత్రలోనే తొలిసారని అన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో గోదావరి రేవుల అభివృద్ధి, కొత్త రేవుల ఏర్పాటు వంటి అంశంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన ఘాట్లు ఏర్పాటుతో పాటు టూరిజంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. యాత్రికుల అవసరాలకు అనుగుణంగా క్యాంటీన్లను ఏర్పాటు చేసే చర్యలు చేపడుతున్నామన్నారు. పూలే, అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి ఇప్పటికే కేంద్రం నుచి నిధులు రప్పించారని తెలిపారు.

విద్యార్థినులకు పలు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రతి విద్యార్థిని, బాలికలు ఆత్మరక్షణ కోసం అమల్లో ఉన్న అన్ని సెక్షన్లు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దేవం గ్రామంలోని జిఎస్.రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్, 112 ఎమర్జెన్సీ సేవలు, సైబర్ నేరాలు వంటి పలు సెక్షన్లపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినుల అనుమానాలను నివృత్తి చేశారు. బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తాళ్లపూడి పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో శక్తి టీం ఎఎస్ఐ గంగాధర్, మహిళా పోలీసులు వరలక్ష్మి, పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - కొవ్వూరు

నియోజకవర్గంలో ప్రజా ఉద్యమం పేరుతో వైసిపి చేపట్టిన కోటి సంతకాల ప్రక్రియ పూర్తయిందని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు తెలిపారు. మంగళవారం కొవ్వూరులో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా పూర్తి చేసిన సంతకాల దస్త్రాలను ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు కొవ్వూరు మెరకవీధి నుంచి కోటి సంతకాల దస్త్రాలతో రాజమహేంద్రవరం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. మాజీ ఎంఎల్‌సి కోడూరు శివరామకృష్ణ, నాయకులు సుంకర సత్యనారాయణ, ఉప్పులూరు సూరిబాబు, కంఠమణి రమేష్, తోట రామకష్ణ, వెంపటి సురేష్ కుమార్, మట్ట వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

అటవీ శాఖలో శిక్షణ పొందుతున్న ఎఫ్ఎస్ఒ, ఎఫ్‌బిఒలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ఎపి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 12, 13 బ్యాచ్‌కి చెందిన ఎఫ్ఎస్ఒ, ఎఫ్‌బిఒ స్టడీ టూర్‌లో భాగంగా మంగళవారం కోరంగి అభయారణ్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్ వన్యప్రాణుల సంరక్షణపై వారికి అవగాహన కల్పించారు. మడ అడవుల విశిష్టత, సముద్ర తాబేళ్ల రక్షణ, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్ వివరించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరెడ్డి, సబ్ డిఎఫ్ఒ శ్రీరామారావు, ఎఫ్‌బిఒలు కె. మహేష్, సిబిఇటి సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ వివిధ యాప్‌ల డిజిటల్ బ్రౌజింగ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ.జ్యోత్స్న డిజిటల్ హింస ఎలా జరుగుతుంది, ఇది సంభవించినప్పుడు సమస్యను ఎలా ఎదుర్కోవాలి, మహిళలు రోజువారీ జీవితంలో ఎదుర్కొంటున్న డిజిటల్ హింసను నివారించడానికి తీసుకోవలసిన నివారణ చర్యలపై అవగాహన కలింపచారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సమన్వయకర్త బి. రేణుకసాయిశ్రీ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

వైద్య విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిం ది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలో వివిధ శాఖల్లో పని చేస్తూ ఉద్యోగోన్నతులపై బదిలీ అయిన పలువురు ఉద్యోగులను తాళ్లపూడి ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. తాళ్లపూడి ఎంపిడిఒగా పనిచేసి ఇటీవల కొవ్వూరుకు బదిలీ అయిన రమణ, తాళ్లపూడి ఎంపిడిఒగా వచ్చిన ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒలుగా ఉద్యోగోన్నతి పొందిన కె.వీరన్న, ఆర్.సత్యనారాయణ, గ్రేడ్-5 కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి పొందిన రామాంజనేయులు, రామారావు, భీమేశ్వరరావులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెంకాయమ్మ పేటను ప్రత్యేక పంచాయతీగా మార్చాలి

కడియం : మండలంలోని కడియపులంక పంచాయతీ పరిధిలోని వెంకాయమ్మ పేటను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ ప్రాంత ప్రజలు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, అమరావతి సిఎంఒ కార్యాలయానికి, పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకాయమ్మ పేట గ్రామం కడియపులంక పంచాయతీకి దూరంగా ఉందన్నారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంకాయమ్మ పేట ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు, పాలకులు సానుకూలంగా స్పందించాలని కోరారు.

14న ఎపిఎన్‌జిఒ గోపాలపురం యూనిట్ ఎన్నికలు

గోపాలపురం : ఈ నెల 14న ఎపి ఎన్‌జిఒ గోపాలపురం యూనిట్ ఎన్నికలు ఎంపిడిఒ కార్యాలయంలో జరుగుతాయని జిల్లా అడహక్ కమిటీ కో చైర్మన్, గోపాలపురం ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న ఎస్.ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోపాలపురం యూనిట్లో తాళ్లపూడి,దేవరపల్లి గోపాలపురం మూడు మండలాలు ఉంటాయన్నారు. ఈ మూడు మండలాల్లో గల వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ పాల్గొనొచచన్నారు

క్రిస్మస్ వేడుకల పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

గోపాలపురం నియోజకవర్గ స్థాయిలో ఈనెల 14 జరగనున్న క్రిస్మస్ వేడుక పనులను ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనానరు. నియోజకవర్గం నలుమూలల నుంచి 20 వేల మంది వరకూ ఈ వేడులకు వస్తారని అంచానా వేస్తున్నాట్టు ఎఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహం ప్రతిష్టాపన స్థలం పరిశీలన

ప్రజాశక్తి - నిడదవోలు

జగ్జీవన్ రామ్ విగ్రహం పున్ణప్రతిష్ఠించడానికి జగజ్జీవన్ రామ్ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థలం పరిశీలన చేశారు. పట్టణంలో ఓల్డ్ ఎంఆర్ఒ ఆఫీస్ పక్కన ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆర్‌ఒబి నిర్మాణంలో భాగంగా రోడ్ వెడల్పు నిమిత్తం తొలగించారు. ఆర్‌ఒబి నిర్మాణం పూర్తయ్యి ల్యాండింగ్ బస్ స్టాండ్ దగ్గర ఉంటుంది కాబట్టి ఈ సెంటర్లో జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని సమితి సభ్యులు అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణలను కలిసి వినతి పత్రాన్ని అందచేయునట్లు తెలిపారు. ఈ బృందంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, జగజ్జీవన్ రామ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బైపే రాజేశ్వర రావు, సభ్యులు ముప్పిడి విజయసారథి, కొడమంచిలి జార్జి ఉన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No.74/2022
Between:
నలమిల్లి శారదదేవి & Another ..Plaintiffs
మరియు
కర్రి ఆదిలక్ష్మి & Others ...Defendants
కర్రి ఆదిలక్ష్మి,
W/o. కర్రి రాధామాధవ రెడ్డి, వయస్సు 69 సంIIలు, గృహిణి, R/o. డోర్.నెం. 7-191-1, వుంపల్లి రోడ్డు, గొల్లల మామిడాడ, పెదపుడి మండలం. ...1st Defendant
పై నెంబర్‌లో 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపినను, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు ది.05-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.492/2025
Between:
గొరుసు సత్యవేణి,
W/o. వెంకన్న, లాండ్ లార్డ్, డోర్.నెం.4-5-29, యేసు వారి స్ట్రీట్, కాకినాడ. ..ప్లెయింటిఫ్
మరియు
కొతూర్తి శ్రీ సారద సూర్య లక్ష్మి,
W/o. గొడి ఆదినారయణ మూర్తి, టీచర్, డోర్.నెం.54-5-5/11, యేసు వారి స్ట్రీట్, జగన్నాయక్‌పూర్, కాకినాడ. ...డిఫెన్‌డెంట్
పై నెంబర్‌లో Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపినను, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు ది.06-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 630/2024
Between:
Vemagiri Deekshitha ...Petitioner
AND
Pennada Venkata Ratnam and Others ...Respondents
R-1: Pennada Venkata Ratnam, S/o. Venkateswara Rao, Hindu, aged 21 years, R/o. Door No. 1-282, Neelapalli Village, Near Krishna Temple, Tallarevu Mandal, Kakinada District.
(Driver of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)
R-2: Pasupuleti Kranthi Kumar, S/o. Buchibabu, aged about 35 years, Occupation, R/o. D.No. 8-50/1, Biccavolu Road, Pedapudi (V), Mamidada, E.G.District.
(Owner of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)
పై నెంబరు పిటిషన్‌లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 12-12-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి 05-12-2025 ఎస్.సత్యవాణి అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF THE V ADDL JUNIOR CIVIL JUDGE.KAKINADA
E.P.No.215/2025 in O.S.No.696/2020
Between:-
Vasamsettey Venkata Lakshmi ...Decree Holder
And
Thutta Appalaraju ...Judgment Debtor
To.
Thutta Appalaraju, S/o.Neriyya, D.No.70-18-3/1E,Bondagunta(V) near V.S.Lakshmi Degree College, Kakinada, Kakinada District.
పై నెంబరు అమలు గ్రంధములో JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావునశ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.05-01-2026 తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30ని॥లకు పై శ్రీకోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రందము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
Guthula Venkata Ramana
Kakinada Advocate, Kakinada
10-12-2025 Cell.9848172824

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.116/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015
Between:-
కొంజర్ల కొండబాబు ... పిటీషనర్/క్లయిమెంట్
మరియు
గింజాల రాజు వగైరా ... రెస్పాండెంట్
రెస్పాండెంట్ నెం:2
2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం
పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ ది.16-12-2025వ సం॥రం॥ తేదీని ఉదయం 10.30ని॥లకు కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా:16-12-2025
జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.117/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015
Between:-
కొంజర్ల కొండబాబు ... పిటీషనర్/క్లయిమెంట్
మరియు
గింజాల రాజు వగైరా ... రెస్పాండెంట్
రెస్పాండెంట్ నెం:2
2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం
పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ ది.16-12-2025వ సం॥రం॥ తేదీని ఉదయం 10.30ని॥లకు కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.
వాయిదా:16-12-2025
జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రజా ప్రకటన
(PUBLIC NOTICE)
నా క్లయింట్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరపున మరియు వారి ఆదేశాల ప్రకారం, క్రింది విషయాలు ప్రజలకు తెలియజేయబడుచున్నవి.
లేటు చిన్నం రామకృష్ణ రెడ్డి గారు కుమారుడు శ్రీ చిన్నం సాయిబాబా రెడ్డి గారు హౌసింగ్ లోన్ కొరకు మా క్లయింట్ బ్యాంకుకు దరఖాస్తు చేసుకొని, భద్రతగా క్రింది వివరించిన ఆస్తిని సమర్పించారు.
సంబంధిత ఆస్తి
కాకినాడ నగరము, స్టేట్ గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పరిధిలోని ప్లాట్ నెం. 154, (బ్లాక్ నెం. 8, వార్డు నెం. 2, టి.ఎస్. నెం. 48/1) గల స్థిరాస్తి.
లేటు శ్రీ.చిన్నం రామకృష్ణ రెడ్డి గారు, 1983 సంవత్సరంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (CGWB) నుండి పొందిన హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ సందర్భంగా పై ఆస్తిని తనఖా పెట్టినట్లు మా క్లయింట్కు తెలిసింది. రుణం పూర్తిగా తిరిగి చెల్లించి, అసలు పత్రాలు తిరిగి అందుకున్నప్పటికీ, మూల తనఖా విడుదల (రిలీజ్) సంబంధిత రికార్డుల్లో నమోదు కాలేదని గమనించబడింది. కాబట్టి, పై ఆస్తిపై ఏ వ్యక్తి, శాఖ లేదా అధికార సంస్థ (CGWB సహా) తమకు ఏవైనా అభ్యంతరాలు, హక్కులు, లీన్లు లేదా క్లెయిమ్‌లు ఉన్నచో, ఈ పబ్లిక్ నోటిస్ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజుల లోపు వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారునికి తెలియజేయవలసిందిగా అందరికి తెలియజేయడమైనది పై గడువులోగా ఎటువంటి అభ్యంతరాలు అందనియెడల, ప్రతిపాదిత తనఖాపై మరియు రుణ మంజూరులో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా (No Objection) భావించి, మా క్లయింట్ తగిన విధంగా ముందుకు సాగగలరు.
గాడేపల్లి వెంకట సత్యనారాయణ
న్యాయవాది, రామచంద్రపురం
సెల్.9440103654

లాలాచెరువులో పర్యటిస్తున్న కమిషనర్

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : కమిషనర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరి ఆరోగ్యం బాగుంటుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. మంగళవారం లాలాచెరువు పంచాయతీ పరిధిలో ఆయన పర్యటించారు. ఆరు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల(జివిపి)లను గుర్తించారు. వాటిని వెంటనే తొలగించాలని పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల వల్ల చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో.. ఆ ప్రాంతంలోని సుమారు 300 ఖాళీ స్థలాల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. స్థలాలను శుభ్రపరచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో పెండింగ్ వర్కులుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. అనంతరం స్పిన్నింగ్ మిల్ కాలనీలోని చిల్డ్రన్స్ పార్కును సందర్శించారు. ఆయన వెంట ఎంహెచ్ఒ వినూత్న, ఎడిహెచ్ అనిత, డిఇ సత్యనారాయణ, ఇతర అధికారులు ఉన్నారు.

దస్తావేజులు పోయినవి
తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం, రాజానగరం గ్రామ కాపురస్తులు మద్దూరి సురేష్ తండ్రి లేటు రామకృష్ణ అను నేను నాకు గల సీతానగరం మండలం కాటవరం గ్రామం రి.సనెం.199 రు దాఖలా (ప్రస్తుతం సబ్ డివిజన్ అనంతరం స.నెం.199/1) లింక్ డాక్యుమెంట్ ద.నెం.2723/1977 ఒరిజినల్ దస్తావేజును నేను జిరాక్సు తీయుంచుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నాకు గల లింక్ ఒరిజినల్ దస్తావేజు నెం.2723/1977 (SRO-రాజమండ్రి) ది.03-12-2025సం॥రం తేదిన పడిపోయినది. కావున దొరికిన వారు యీ క్రింది మొబైల్ నెంబరుకు తెలియజేయవలసిందిగా మనవి.
మద్దూరి సురేష్
సెల్.8885588144

పబ్లిక్ నోటీసు
నా క్లయింటు LIC-HFL రాజమండ్రి శాఖ ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏవన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై హౌసింగ్ లోన్ నిమిత్తం శ్రీ తాడ్డి చిన్నం నాయుడు S/o. జగ్గు నాయుడు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసియున్నారు. సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం కందుల శ్రీనాథ్ వగైరాల నుండి విక్రయ అగ్రిమెంట్ ది.05-11-2025న పొందియున్నారు. శ్రీ కందుల శ్రీనాథ్ వగైరాల యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.2907/1960 ది.25-07-1960 SRO రాజమండ్రి గల క్రయ దస్తావేజు పోయినది అని సదరు దస్తావేజు గురించి రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి Not Traced Out సర్టిఫికేటను 24-07-2017 వ తేదిన పొంది యున్నారు. కనుక ఈ దిగువ ఆస్తిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలో లిఖిత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్ వారికి తెలియపర్చవలెను.
షెడ్యూలు తూర్పుగోదావరి జిల్లా కడియం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమంహేంద్రవరం రూరల్, హుకుంపేట గ్రామ పంచాయితీకి చెందిన మోరంపూడి గ్రామం తాలూకు జి.మెరక ఆర్.యస్.నెం.33/1రుకు దర్మిలా సబ్-డివిజన్ కాబడిన ఆర్.యస్.నెం.33/1F పూరా య.1-74 సెంట్లు భూమిని ది. 09-02-2021 Pro. App.No. NLCR 012100152910 రుగా Land Convention చేయించి దరిమిలా రూడాగా వారిచే L.P.No.0074/023/1194/RUDA లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.9రు చ.గ.296.72లు ఖాళీ స్థలమును హద్దులు. కొలతలు తూర్పు: అ 60-3లు లే అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు, దక్షిణం: అ 41-7లు లే అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.10రు స్థలం, పడమర: అ 60-0లు లేఅవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.8రు స్థలం, ఉత్తరం: అ 47-6లు లె అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు సదరు హద్దుల మధ్య చ.గ.296.72లుకు చ.మీ.248.09ర్ల స్థలమున్నూ యిందలి తరుజల పాషాణాది మామూలు యీజిమెంటు హక్కులతో సహా.
P.N.V.S సురేంద్రరెడ్డి
అడ్వకేట్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి
10-12-2025, సెల్.9848570002

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.ANo.988/2025 in O.S.No.150/2016
Between:-
మల్లిడి సుబ్బిరెడ్డి ...పిటీషనరు/వాది
మరియు
అల్లం భద్రం వగైరా ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్
టు:
కంతమణి కాశీవిశ్వేశ్వరరావు, తండ్రి. వెంకట నరసింహారావు, వ. 85 సం.లు, డోర్.నెం.80-20-6, జె.ఎల్. రోడ్డు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు దావా గ్రంథములో మిమ్ములను 6వ ప్రతివాదిగా చేర్చుమని ఈనెంబరు దాఖలా పిటీషనరు/వాది కోర్టులో పిటీషను దాఖలు చేయగా, మీరు నోటీసు తీసుకొననందున శ్రీ కోర్టు వారు మీకు పై నెంబరు గ్రంథములో నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీచేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట ది.11-12-2025వ సం॥రం తేదీకి వాయిదా ఉన్నది. కాబట్టి పై తేదీన ఉదయం 10.30 గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.
చిటికిన కనక దుర్గారావు
ది.5-12-2025 చిటికిన చంద్రశేఖర్
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.22/2024 in O.S.No.162/2022
Between:-
గుబ్బల వెంకటరమణ ...డి.హెచ్.ఆర్.
మరియు
దుంగా అప్పన ...జె.డి.ఆర్.
టు:
జె.డి.ఆర్. దుంగ అప్పన్న, తండ్రి పైడియ్య, వ. 26 సం.లు, డోర్.నెం.1-420, సూరంపాలెం గ్రామం, గండేపల్లి మండలం.
పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినప్పటికిన్నీ మీరు తీసుకొననందున మీకు పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు ఇ.పి. గ్రంథము పై కోర్టు వారి ఎదుట ది.15-12-2025వ సం.రం తేదీకి వాయిదా అయివున్నది. కాబట్టి మీరు పై తేదీన ఉదయం 10:30 గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.
చిటికిన కనక దుర్గారావు
ది.4-12-2025 చిటికిన చంద్రశేఖర్
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.